సాక్షి ప్రకాశం

గురువారం। 4। ఏప్రిల్। 2024



పారదర్శక పాలనకు అండగా నిలవండి

రాష్ట్రంలో నవరత్నాలతో పారదర్శక పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని మంత్రి సురేష్ కోరారు. - 8లో..



ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాలుట్ల చెంచు గూడెంలో స్వీప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
36.7/27

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉక్కపోతగా ఉంటుంది.

రంజాన్ వేళలు

గురువారం - ఇఫ్తార్ : సా॥ 6.28
శుక్రవారం - సహరీ : ఉ॥ 4.42



న్యూస్‌రీల్

ఎన్నికల కంట్రోల్ రూం హెల్ప్ డెస్క్ ఏర్పాటు

- జిల్లా కమాండ్ కంట్రోల్ రూము నంబర్ 08592-288599

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోలు రూముతో పాటు అన్నీ నియోజకవర్గాల పరిధిలో 24 గంటలూ పనిచేసేలా హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లోని జిల్లా కమాండ్ కంట్రోలు రూములో 08592-288599 నంబర్‌తో పాటు ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 08592-288099, సంతనూతలపాడు 08592-273100, 63056 21139, కొండపి 08598-294717, 90323 19379, కనిగిరి 63014 44912, దర్శి 86393 70180, మార్కాపురం 92810 34442, గిద్దలూరు 86393, 83409, యర్రగొండపాలెం నియోజకవర్గానికి 62717 35787 ఫోన్ నంబర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను హెల్ప్‌డెస్క్ ఫోన్ నంబర్లకు తెలపవచ్చు.

పొగాకు కిలో గరిష్ట ధర రూ.233

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు రీజియన్ పరిధిలో పొగాకు కిలో గరిష్ట ధర రూ.233గా పలికినట్లు ఒంగోలు రీజినల్ మేనేజర్ లక్ష్మణరావు తెలిపారు. మార్చి 6వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు 53,816 బేళ్ల, 69.87 లక్షల కేజీలు అమ్ముడు పోయాయన్నారు. బుధవారం రీజియన్ పరిధిలో రైతులు 4769 బేళ్లను తీసుకురాగా 3803 బేళ్ల కొనుగోలు చేశారని, 966 బేళ్ల తిరస్కరించినట్లు చెప్పారు. గరిష్ట ధర రూ.233, కనిష్ట ధర రూ.219 పలికినట్లు వివరించారు.

35 స్కానింగ్ సెంటర్లకు షోకాజ్ నోటీసులు

- డీఎంహెచ్ఓ డా.రాజ్యలక్ష్మి



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డా.రాజ్యలక్ష్మి

ఒంగోలు టౌన్: వివిధ కారణాల నేపథ్యంలో జిల్లాలోని 35 స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఎంహెచ్ఓ డా.ఎస్ రాజ్యలక్ష్మి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం పీసీపీఎన్‌డీటీ చట్టం జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం ప్రైవేటు రంగంలో 166 రిజిస్టర్ స్కానింగ్ సెంటర్లు, ప్రభుత్వ రంగంలో 16 స్కానింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 16 స్కాన్ సెంటర్లు రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోగా మరో 5 సెంటర్లు కొత్త రిజిస్ట్రేషన్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. అన్నీ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన తరువాత సకాలంలో డీఎల్ఎంఎంఏఏ కమిటీ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్నీ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు సకాలంలో ఫాం ఎఫ్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న గ్రామాల్లో పీసీపీఎన్‌డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జీజీహెచ్ వైద్యాధికారులు డా. మాధురి, డా.చంద్రమోహన్ రావు, డా.దుర్గా ప్రసాద్, డీఐఓ డా.పద్మజ, డీపీఎంఓ డా.వాణిశ్రీ, ఎన్‌సీడీ నోడల్ అధికారి డా.భగీరథి, డా.నాగార్జున, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, ఉప అధికారి సరోజిని పాల్గొన్నారు.



పొన్నలూరు: కుమార్తె సాయంతో..



కొమరోలు: పడిగాపులు కాస్తున్న వృద్ధులు, వికలాంగులు



దర్శి : ఆకలి తీర్చుకుంటూ



పొన్నలూరు: మానసిక దివ్యాంగురాలి పడిగాపులు



టంగుటూరు: తాత, అమ్మమ్మ సాయంతో వచ్చిన దివ్యాంగుడు

నరకం చూపించెన్

- పచ్చనాగుల కుట్రలో మలమలమాడిన అభాగ్యులు
- జిల్లాలో 719 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రారంభమైన పింఛన్ పంపిణీ
- అడుగడుగునా కష్టాలు పడిన పింఛన్‌దారులు
- చంద్రబాబు అండ్‌కోపై మండిపాటు..
- ఎండలో పడిగాపులు కాసి పింఛన్ తీసుకున్న ఇంటికెళ్లాక తనువు చాలించిన వృద్ధుడు
- మండుటెండలో స్పృహ తప్పిన వారెందరో

కోడి కూతతో నిద్రలేచి ఇంటి ముంగిట్లో అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు పింఛన్ అందుకున్నారు. తెల్లారక ముందే మంచంపైన వయోవృద్ధులు, దివ్యాంగులు పింఛన్ నగదు తీసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్నా..పొలం పనుల్లో ఉన్నా అక్కడే పింఛన్ పొందారు. నిన్నటి వరకూ 'ఆహా..అనిపించెన్'..నేడు పచ్చమూకల కాలనాగుల విషకూటమి కుట్రలు ఫలితంగా' నరకం..చూపించెన్'. ప్రభుత్వం ఇస్తున్న నగదే ఆధారంగా జీవనం సాగించే ఆర్తులు..మందులు, ఆరోగ్య ఖర్చులకు ఎదురుచూసే దీనులు ఈ నెల పింఛన్ కోసం సచివాలయాల వద్ద పడిగాపులు పడే దుస్థితి సృష్టించారు. ఎర్రని సూరీడు నిప్పులు చెరుగుతున్న మండుటెండలో అడుగులు వేయలేని పండుటాకులు, ఎలాంటి సాయంలేనిదే కదలలేని దివ్యాంగులు మరో వైపు.. మలమలమాడుతూ పడిన కష్టాలు వర్ణనాతీతం.. జిల్లాలో బుధవారం పల్లె..పట్నం ఎక్కడ చూసినా హృదయాన్ని చలించే దృశ్యాలే. కర్రల ఊతంతో, వాకర్ సాయంతో వృద్ధులు, ట్రైసైకిల్‌పై కదులుతున్న దివ్యాంగులను చూసి కనులు చెమర్చక మానవు. అవస్థలు పడుతూ డబ్బులు తెచ్చుకుని ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే కన్నుమూశాడు మద్దిపాడు మండలానికి చెందిన ఓ వృద్ధుడు.. ఎండ వేడిమి తాళలేక సొమ్మసిల్లిన వారు ఎందరో ఉన్నారు. ఇలా అభాగ్యులపై చంద్రబాబు అండ్‌కో అక్కసు తీర్చుకుంది. ఎప్పుడూ స్వలాభాన్ని చూసుకునే వీరు పన్నిన పన్నాగంలో నాలుగున్నరేళ్లుగా ఎలాంటి కష్టాలు లేకుండా పింఛన్ అందుకున్న అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు మండుటెండల్లో రోడ్డెక్కి అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. బుధవారం నుంచి జిల్లాలోని 719 గ్రామవార్డు సచివాలయాల ద్వారా పింఛన్ పంపిణీ ప్రారంభమైంది. ఉదయమే సచివాలయ సిబ్బంది బ్యాంకులకు వెళ్లి నగదు తీసుకొచ్చి మధ్యాహ్నం నుంచి పంపిణీ ప్రారంభించారు. ఈ విషయం తెలియని అభాగ్యులు ఉదయం నుంచే సచివాలయం బాట పట్టారు. రాత్రి వరకూ కష్టాలు పడుతూనే ఉన్నారు. టీడీపీ హయాంలో నిత్యం ఎదుర్కొన్న ఇలాంటి కష్టాలు తీర్చమని ఆ భగవంతుడిని ప్రార్థించామని, జగనయ్య రూపంలో దేవుడు కరుణిస్తే..చంద్రబాబు అండ్ కో మళ్లీ మా ఉసురు పోసుకుంటున్నారని పింఛన్ దారులు మండిపడుతున్నారు.

- సాక్షి నెట్‌వర్క్

అడుగు తీసి అడుగేస్తూ.. చంద్రబాబును కడిగేస్తూ.. 8లో



కూచిపూడి: పింఛన్ ఇవ్వకపోవడంతో నిరాశతో ఇంటికి



కొమరోలు: పింఛన్ ఇంటి వద్దే ఇవ్వండి సామీ..



ముండ్లమూరు మండలం వేంపాడులో పింఛన్ కోసం వచ్చి స్పృహ తప్పి..



వైపాలెం: డివైడర్‌పై కూర్చుని ఎదురుచూపులు



ఒంగోలు బలరాంకాలనీ సచివాలయం వద్ద



వైపాలెం: కాళ్లీడ్చుకుంటూ



వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడులో



కనిగిరిలో...



కురిచేడు సచివాలయం వద్ద వేచి ఉన్న పింఛన్‌దారులు




గొట్లగట్టు: ఎండలో సచివాలయం వద్దకు



టంగుటూరులో..

ఎల్లో మీడియా తానా.. ఎన్నికల అధికారులు తందానా!

- పచ్చ పత్రికల్లో తప్పుడు కథనాలపై పరిశీలన శూన్యం
- వార్త అచ్చేయడమే ఆలస్యం.. వైఎస్సార్ సీపీ నేతలకు నోటీసులు
- ఎన్నికల సిబ్బంది 'పచ్చ'పాతంపై విమర్శల వెల్లువ



టీడీపీ నేతలతో ప్రభుత్వ న్యాయవాది ఉన్నట్టు ఈనాడులో ప్రచురితమైన వార్త

మార్కాపురం: నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాల్సిన ఎన్నికల అధికారులు గాడి తప్పుతున్నారు! ఎన్నికల కోడ్ నిబంధనలు అన్ని పార్టీలకు ఒకే రీతిలో అమలు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వ్యవహరించడంపై తీవ్ర స్థాయిలో విమర్శలొస్తున్నాయి. టీడీపీకి నిత్యం బాకాలు ఊదే పచ్చ పత్రికలు ప్రచురిస్తున్న తప్పుడు కథనాలపై ఎన్నికల అధికారులు కనీస పరిశీలన కూడా చేయకుండా చర్యలకు ఉపక్రమిస్తున్న తీరు సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. కోడ్ ఉల్లంఘించారంటూ వైఎస్సార్ సీపీ నేతలకు నోటీసులిస్తున్న అధికారులు.. టీడీపీ నేతలపై ఆధారాలతో సహా చేసిన ఫిర్యాదులకు లేశమంతైనా స్పందించకపోవడం గమనార్హం. మార్చి 31వ తేదీన చంద్రబాబు మార్కాపురంలో ప్రజాగళం సభ నిర్వహించారు. పరిమితికి మించి వాహనాలు చంద్రబాబు కాన్వాయ్‌లో ఉన్నాయి. టీడీపీ కార్యకర్తలకు మద్యం బాటిళ్లను బహిరంగంగానే అందజేశారు. అయినప్పటికీ ఇవేవీ ఎన్నికల అధికారుల కళ్లకు కనిపించలేదు. గత నెల 16న మార్కాపురం కోర్టులో పనిచేసే ఒక ప్రభుత్వ న్యాయవాది పచ్చ కండువా వేసుకుని ఈనాడు పేపర్లో వేయించుకున్నప్పటికీ ఇంకా ఆ న్యాయవాది ప్రభుత్వ గౌరవ వేతనం పొందుతూ పదవిలోనే కొనసాగుతున్నారు. మార్చి 17న షాదీఖానా వద్ద శ్లాబ్ వేస్తున్న సందర్భంగా ప్రత్యేక దువాలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నేతలపై ఎన్నికల సిబ్బంది కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 1వ తేదీన వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీపై ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన తప్పుడు కథనాన్ని ఆధారంగా చేసుకుని వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబుకు ఎన్నికల అధికారి నోటీసులు పంపారు. బైక్ ర్యాలీలో పాల్గొన్నవారికి పెట్రోల్ కొట్టించారని వచ్చిన వార్తపై నోటీసులు జారీ చేయడంపై విస్మయం వ్యక్తం చేశారు. టీడీపీ కార్యక్రమాలపై అవ్యాజమైన ప్రేమ చూపిస్తూ.. వైఎస్సార్ సీపీ నేతలకు మాత్రం వెనువెంటనే నోటీసులివ్వడం ముమ్మాటికీ 'పచ్చ'పాతమే అని రాజకీయ విమర్శకులు సైతం అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సిబ్బంది వ్యవహార శైలిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధమయ్యారు.

అరాచకానికి కేరాఫ్ టీడీపీ

- పెన్షన్ల పంపిణీపైన కుట్రలు
- అవ్వాతాతల కష్టాలకు టీడీపీనే కారణం
- మళ్లీ రెండు నెలల్లో వలంటీర్ల ద్వారానే పెన్షన్లు
- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



సుజాతానగర్‌లో పార్టీలో చేరిన యువతకు కండువా వేసి స్వాగతిస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: టీడీపీ అరాచకానికి కేరాఫ్‌గా మారిందని మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక సుజాతానగర్‌లో 37వ డివిజన్ అధ్యక్షుడు గునుపాటి వెంకారెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావుల సమక్షంలో బుధవారం రాజేష్, గుప్తా, దినేష్, అనీల్, రామ్‌చరణ్, చింతారామ్ రామ్ పుకార్, రోషన్‌లాల్, దినేష్ వర్మ, వేదవ్యాస్, ఈశ్వర్, శ్రీను, వాసు, రామ్ ప్రీత్, సద్దాం, షాధాబాతోపాటు మొత్తం 50 కుటుంబాల వారికి బాలినేని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇలా చేరిన వారిలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన వారితోపాటు తొలిసారిగా ఓటు వచ్చిన యువత కూడా ఉన్నారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమాన్ని జీర్ణించుకోలేని పరిస్థితి టీడీపీలో నెలకొందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు పెత్తందారీ అనుకూల పార్టీలకు, పేదవారి అనుకూల పార్టీకి మధ్య జరుగుతున్న పోరాటం అన్నారు. అందులో భాగంగానే పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే టీడీపీ నాయకులు కోర్టులకు వెళ్లారని, పెన్షన్లు ఇచ్చే వలంటీర్లను సైతం దుర్మార్గంగా మాట్లాడుతూ వారి మనోభావాలు దెబ్బతినేలా చేస్తున్న చర్యలను ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. చివరకు పెన్షన్ల పంపిణీపైన విషం కక్కుతూ కోర్టును ఆశ్రయించడం ద్వారా ఎన్నికల కోడ్ ముగిసేవరకు వలంటీర్లు పెన్షన్ పంపిణీ చేయడానికి వీల్లేదంటూ ఆంక్షలు విధించడం ప్రతి ఓటరు గమనించాలన్నారు. 37వ డివిజన్‌లో ఇంకా 200 పట్టాలు జారీచేయాల్సిన అవసరం ఉందని, ఎన్నికల కోడ్ ముగియగానే అవి వారు పొందవచ్చన్నారు. గెలిచిన వెంటనే ప్రథమ ప్రాధాన్యతగా 37వ డివిజన్‌లో సివిల్ పనులు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గునుపాటి వెంకారెడ్డి, డివిజన్ ఇన్‌చార్జి , బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, డివిజన్ నాయకులు పి.రాము, వై.రమణారెడ్డి, అబ్దుల్లా, చక్రి, ప్రసన్న, అనీల్, వీరారెడ్డి, వెంకటరెడ్డి, కోటి, ఆర్.వెంకట్రావు, మధుసూధన్‌రెడ్డి, అడుసుమల్లి కోటేశ్వరరావు, చావలి శ్రీను, కె.దానామూర్తి, బోసు, వెంకారెడ్డి, వీరమ్మ, జయరామిరెడ్డి,నాగూర్, రాజు, హనుమంతరావు, కిషోర్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు తమ్మినేని మాధవి, 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, గొర్రెపాటి శ్రీనివాసరావు, దామరాజు క్రాంతికుమార్, గంటా రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలే మన పార్టీ స్టార్ క్యాంపైనర్లు

- ప్రతి కార్యకర్త ఒక సైనికుడై నిలవాలి
- మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: ప్రభుత్వం నుంచి పథకాలు అందుకుని తమ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకున్న ప్రతి పేద మహిళ, ప్రతి చిరుద్యోగి మన పార్టీకి స్టార్‌క్యాంపైనర్లు గా మారి ప్రతి విషయం ప్రజలకు వివరించి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయించాలని మంత్రి మేరుగు నాగార్జున కోరారు. వైఎస్ఆర్ సీపీకి చెందిన ప్రతి కార్యకర్త ఒక సైనికుడై పార్టీకి అండగా నిలిచి రాబోయే ఎన్నికల సమరంలో పార్టీకి ఘన విజయం సాధించిపెట్టాలన్నారు. బుధవారం ఆయన మండలంలోని బసవన్నపాలెం, నందిపాడు గ్రామాల్లో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఇచ్చిన హామీలను 99 శాతం మేర నెరవేర్చిన రాజకీయ నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. చెప్పిన మాట చేసి చూపిన జగనన్నకు అందరమూ బాసటగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ప్రజల మేలు కోరుతూ వారి బాగోగులు చూసుకునే జగనన్నకే ఓటు వేయాలని అభ్యర్థించారు. అబద్ధపు హామీలతో చంద్రంబాబు మళ్లీ ఆంధ్ర ప్రజలను మోసం చేయడానికి వచ్చాడన్నారు. వలంటీర్లపై విషం చిమ్ముతూ వారిని ఎన్నికలకు దూరం చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు వారి ద్వారా అమలు చేయకుండా అడ్డు పడ్డారని అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి దూరం గా ఉంచడంతో ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ల పంపిణీకి ఏర్పాటు చేసిందని అవ్వతాతలు టీడీపీ నాయకులపై మండిపడుతుండడంతో మళ్లీ ప్లేటు మార్చి పెన్షన్లు ఇంటి వద్ద ఇచ్చేలా ఏర్పాటు చేయాలని లేఖలు రాయడం చూస్తే ఎంత క్రూరుడో అర్థమౌతుందని అన్నారు. ఇప్పుడు ప్రజలు ఎండలో వెళ్లి పెన్షన్ తెచ్చుకుంటే ఆపాపం వైఎస్ఆర్ సీపీ పై నెట్టడం అతని కుళ్ళితపు బుద్ధికి నిదర్శనమని విమర్శించారు. తన ఎన్నికల మ్యానిఫెస్టో అంటూ జగనన్న పథకాలను కాపీ కొట్టి మరికొన్ని పక్క రాష్ట్రాల పథకాలు కాపీ కొట్టి సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు మరోమారు చంద్రబాబు వస్తున్నాడని విమర్శించారు. గత ఎన్నికల్లో కేవలం 23 సీట్లు ఇచ్చిన ప్రజలు ఈసారి పూర్తిగా సున్నాపెట్టి గుండుకొట్టి ఆంధ్రప్రదేశ్ నుంచి తరిమేయాలన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ముందుగా ఆయన గ్రామంలోకి రాగానే భారీ ఎత్తున స్వాగతం పలికి గ్రామ నాయకులను పరిచయం చేశారు. అక్కడ నుంచి ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. గ్రామంలో ఓటర్లను ఓటువేయాల్సిందిగా అభ్యర్థించారు. కార్యక్రమంలో మంత్రి వెంట మండల పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు బొంతోటి రవి, పార్టీ ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, రాయపాటి రమేష్ బెజవాడ రాము, మద్దా లక్ష్మీనారాయణ, పూనాటి అప్పారావు, పిచ్చిరాజు, ఉన్నం కామేశ్వరరావు, ఆంజనేయులు, ఎంపీటీసీ రెబ్బవరపు ప్రమీల, పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, సర్పంచ్‌లు రావి అరుణ, మద్దినేని అరుణ, రాంబాబు, మండవ హరిశ్చంద్రప్రసాద్, శ్రీరామమూర్తి, రవి, రెబ్బవరపు హరీష్, పూర్ణ, రమేష్, ముసలయ్య, కిరణ్ శ్రీకాంత్, కోడూరి అంజయ్య కాకి సంజీవరావు, కోవి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బసవన్నపాలెంలో మహిళా ఓటర్లను పలుకరించి వారితో మాట్లాడుతున్న మంత్రి మేరుగా నాగార్జున

క్లుప్తంగా

చంద్రబాబుది దుర్మార్గపు ఆలోచన

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మార్కాపురం: ప్రజా సంక్షేమం అంటే గిట్టని చంద్రబాబునాయుడు తమ కూటమిలో ఉన్న నాయకులతో కలిసి వలంటీర్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పింఛను పంపిణీని అడ్డుకున్నాడని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. తన మనుషులతో ఫిర్యాదులు చేయించడమే కాకుండా కోర్టులోనూ కేసులు వేయించి వృద్ధులు ఇబ్బంది పడేలా చేశాడని దుయ్యబట్టారు. చంద్రబాబు దుర్మార్గాలను ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని అన్నా రాంబాబు కోరారు. ప్రజలందరూ బాగుండాలని కోరుకునే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు దుష్ట కూటమికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు



ఆలయం వద్ద పరిశీలిస్తున్న ఏఎస్సై

కొనకనమిట్ల: ఆలయంలో గుప్త నిధుల కోసం కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన కొనకనమిట్ల మండలం అంబాపురం గ్రామంలో బుధవారం వెలుగుచూసింది. వివరాలు.. వాగుమడుగు పంచాయతీ పరిధిలోని అంబాపురం గ్రామ శివారులో పురాతనమైన అంబ బాలత్రిపుర సుందరీదేవి ఆలయం ఉంది. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం వెనక వైపు రాతి గోడలను ధ్వంసం చేశారు. బోరీకి పాల్పడేందుకు దొంగలు విఫలయత్నం చేసినట్లు సంఘటనా స్థలాన్ని చూస్తే తెలుస్తోంది. గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో ఏఎస్సై గోపాలకృష్ణ పరిశీలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

లారీని ఢీకొన్న కారు



నుజ్జునుజ్జయిన కారు ముందు భాగం

టంగుటూరు: ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టిన సంఘటన స్థానిక కొండపి ఫ్లై ఓవర్ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. హైవే పోలీసుల కథనం మేరకు.. నెల్లూరుకు చెందిన శ్రీనివాసులు హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి కుటుంబ సభ్యులతో కారులో బయలుదేరారు. మార్గమధ్యంలో కొండపి ఫ్లయ్‌ఓవర్ సమీపంలో శ్రీనివాసులు నిద్రమత్తులోకి జారుకుని ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టారు. ఆయనకు స్వల్ప గాయాలు కాగా, కుటుంబ సభ్యులు క్షేమంగా బయటపడ్డారు. ప్రమాదం ధాటికి కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా హైవే పోలీసులు చర్యలు చేపట్టారు.

నేడు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ



ధ్వజ స్తంభానికి పూజలు చేస్తున్న భక్తులు

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి 4 గోపుర ప్రాకారాల కలశాలు, ధ్వజస్తంభానికి శ్రీపతి అప్పనాచార్యులు, అర్చకుల బృందం బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించింది. గురువారం ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు పర్యవేక్షించారు.

ఆశాలకు వేతనాలిస్తాం

ఒంగోలు టౌన్: ఆశా వర్కర్లకు సంబంధించిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించనున్నట్లు డీఎంహెచ్‌ఓ డా. రాజ్యలక్ష్మి తెలిపారు. ఆశా వర్కర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకు కేటాయించిన పనులు మాత్రమే చేయాలని చెప్పారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఫోన్ రిపేర్లలో ఉన్న ఆశా వర్కర్లు తమ పాత ఫోన్లను వెనక్కి ఇచ్చి కొత్త ఫోన్లను తీసుకెళ్లాలని సూచించారు. మెడికల్ లీవులకు సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. ప్రతి పీహెచ్‌సీలో వేధింపుల నిరోధక కంప్లెయింట్ కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో డీపీఎంఓ డా. వాణిశ్రీ, ఏటి గీతాంజలి, ఆశా యూనియన్ నాయకురాలు పి.కల్పన, అనూష తదితరులు పాల్గొన్నారు.

అడుగుతీసి అడుగేస్తూ.. చంద్రబాబును కడిగేస్తూ..



పింఛను సొమ్ము కోసం అవస్థలు పడిన అవ్వాతాతలు

- కుట్రలు చేసి వలంటీర్లను తప్పించారంటూ మండిపాటు
- నాలుగేళ్ల తర్వాత పాత రోజులొచ్చాయని వృద్ధులు, దివ్యాంగుల ఆవేదన
- గుణపాఠం చెబుతామని హెచ్చరిక

నడవాలంటే నరకం.. నాలుగడుగులేస్తే ఆయాసపడే పరిస్థితి అవ్వాతాతలది. నడిచేందుకు వీల్లేని స్థితి.. తోడు లేకుండా బయటకు రాలేని దుస్థితి దివ్యాంగులది. నాలుగేళ్ల తర్వాత వీరి పింఛను కష్టాలు పునరావృతమయ్యాయి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు సైతం పింఛను కోసం తీవ్ర అవస్థలకు గురయ్యారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా గ్రామ/వార్డు సచివాలయ వలంటీర్ల ద్వారా పింఛను నగదు తీసుకుంటూ సంతోషంగా ఉన్న వీరంతా చంద్రబాబు అండ్ కో చేసిన కుట్రలకు కష్టాలు చవిచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. మండే ఎండలో అడుగుతీసి అడుగేస్తూ సచివాలయాల వద్దకు చేరుకున్న వృద్ధులు.. మళ్లీ పాతరోజులొచ్చాయంటూ శాపనార్థాలు పెట్టారు.

ఎండకు బతకలేను.. ఇంటికి చేర్చండయ్యా



ఈమె పేరు ఓబులమ్మ. ఒంటరి మహిళ. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితిలో ఉంది. పొదిలి మండల పరిషత్ కార్యాలయం పక్కనే ఉన్న సచివాలయం వద్ద పింఛను ఇస్తున్నారని ఇంటి పక్కన వాళ్లు చెప్పడంతో తోడుగా రమ్మని బంధువులను బతిమాలుకుంది. తెలిసిన వారి సాయంతో మూడు చక్రాల రిక్షాపై సచివాలయం వద్దకు చేరుకుంది. అయ్యా పింఛను డబ్బులు ఇప్పించండని కనపడిన వారందరినీ అడిగింది ఓబులమ్మ. పింఛను పంపిణీ చేసేది మధ్యాహ్నం తర్వాత నుంచి అని తెలియడంతో అవ్వ ప్రాణం ఉసూరుమంది. "ఎండకు బతకలేను.. ఇంటికన్నా చేర్చండయ్యా' అని అక్కడున్న వారిని ప్రాధేయపడింది. ఆమె ఆవేదన, ఆరోగ్య పరిస్థితి చూసి జాలిపడిన కొందరు పింఛనుదారులు ఆటో మాట్లాడి చార్జీకి డబ్బులిచ్చి ఇంటికి చేర్చారు.

ఎక్కే మెట్టుకు.. దిగే మెట్టుకు.. ఓ తిట్టు



ఈయన పేరు షేక్ హుస్సేన్ షరీఫ్. వయసు సుమారు 70 ఏళ్లు. స్వగ్రామం కంభం మండలం కందులాపురంలోని అరాఫత్‌నగర్. రెండు కాళ్లు చచ్చుబడిపోవడంతో నడవలేని పరిస్థితి. బయటకు రావాలంటే వీల్‌చైరే దిక్కు. ప్రతి నెలా వలంటీర్ తన ఇంటికి వచ్చి పింఛను ఇచ్చి వెళ్తుండటంతో సంతోషంగా ఉన్నారు. ప్రస్తుతం వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీని టీడీపీ నేతల ఫిర్యాదు కారణంగా ఎన్నికల కమిషన్ ఆపేయడంతో షరీఫ్‌కు పెద్ద కష్టం వచ్చి పడింది. ఎండలో అరాఫత్ నగర్ నుంచి కందులాపురం-3 సచివాలయం వద్దకు చేరుకున్నారు. సచివాలయం మొదటి అంతస్తులో పింఛను పంపిణీ చేస్తుండటంతో తంటాలు పడుతూ ఎక్కారు. డబ్బు తీసుకుని కిందకు వచ్చేందుకు యాతన పడ్డారు. తనకీ అవస్థ కల్పించిన చంద్రబాబును షరీఫ్ మెట్లెక్కుతూ.. దిగుతూ తిట్టిపోశారు.

ఈ పాపం ఊరికే పోదు



నాకు పుట్టుకతోనే పోలియో సోకింది. ఒక కాలు పూర్తిగా పనిచేయదు. యాక్సిడెంట్‌లో రెండో కాలు సగం పోయింది. ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్ ఇంటికి వచ్చి పింఛను ఇచ్చేవారు. చంద్రబాబు, ఆయన మనుషులు చేసిన పనికి కిలోమీటర్ దూరం వెళ్లి పింఛను తెచ్చుకోవాల్సి వచ్చింది. మండే ఎండలో వెళ్లి పడిగాపులు కాసే ఓపిక లేదు. మాలాంటి వాళ్లను ఇబ్బంది పెడుతున్న చంద్రబాబు ఏం పరిపాలన చేస్తాడు. నోటికాడికే అందుతున్న కూడును తీసేసినవాడిని మేం ఎన్నటికీ నమ్మం.

– దుగ్గిపోగు ప్రకాశం, అంబేద్కర్‌కాలనీ, బేస్తవారిపేట

ఎందుకింత కక్ష



నా వయస్సు 84 సంవత్సరాలు. భర్త లేడు. అనారోగ్యంతో మంచంలో నుంచి కదలలేను. అన్నీ మంచంలోనే. గతంలో గంటల కొద్దీ అక్కడే పడిగాపులు కాసి వారు ఇచ్చినప్పుడు తీసుకోనే వాళ్లం. జగన్ వచ్చిన తరువాత ఇంటి దగ్గరకు వచ్చి వలంటీర్లు పింఛను ఇస్తుండటంతో మాలాంటి వృద్ధులకు కష్టాలు తప్పాయి. ఇప్పుడు టీడీపీ వాళ్లు వలంటీర్లు ఇంటి దగ్గరకు రాకుండా చేశారంట. జనాలకు మంచి జరిగితే తట్టుకోలేక పోతున్నారు.

– పోతురాజు చిన్నక్క, జువ్వలేరు, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా

వృద్ధులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదు

చంద్రబాబు రాజకీయాల కోసం వృద్ధులైన పింఛన్‌దారులను ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదు. వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వచ్చే పింఛన్‌ను అడ్డుకోవడం నీచ రాజకీయం. చంద్రబాబు పాలనలో మాదిరిగా మళ్లీ ఆఫీసుల దగ్గరకు వెళ్లి పింఛను తీసుకోవడమంటే కష్టం. నాకు రెండు కాళ్లు పనిచేయవు. ఇంట్లో నుంచి కదలలేని పరిస్థితి. తప్పనిసరి కావడంతో పింఛను సొమ్ము కోసం వాకర్ సాయంతో కిలోమీటర్ నడిచొచ్చా. జగన్ పనితీరుకు, చంద్రబాబు పనితీరుకు చాలా తేడా ఉంది. చంద్రబాబును ప్రజలు ఎప్పటికీ క్షమించరు.

– పొదిలి అనసూర్యమ్మ, పొన్నలూరు

చంద్రబాబు వల్లే ఈ అగచాట్లు



మా ఊరి నుంచి చింతలపల్లె గ్రామానికి 40 కిలోమీటర్ల దూరం ఉంది. కాలినడకన 10 కిలోమీటర్ల దూరం నడిచి బస్సు ఎక్కి ఇక్కడికి చేరుకున్నా. నేను ఇక్కడికి రావడానికే ఒక పూట సమయం పట్టింది. చంద్రబాబు వలనే మాకు ఈ అగచాట్లు. వలంటీర్ ఉంటే మా దగ్గరికే వచ్చి పింఛను ఇచ్చేవారు. జగనన్నకు ఓటు వేసి మళ్లీ గెలిపించుకుంటాం.

– ఈరినేని కోటమ్మ, టేకులపెంట గ్రామం, కొమరోలు మండలం

దుర్మార్గులు బాగుపడరు



మా గ్రామం సచివాలయానికి సుమారు 4 కి.మీ దూరంలో ఉంది. నా వయస్సు 72 సంవత్సరాలు. పింఛను కోసం ఎండనబడి రాలేక రూ.200 ఇచ్చి ఆటో బాడుగకు తెచ్చుకోవాల్సి వచ్చింది. వలంటీర్ ఉన్నప్పుడు ఉదయాన్నే నేరుగా మా ఇంటి వద్దకే వచ్చి తలుపు తట్టి పింఛను ఇచ్చారు. వలంటీర్లను పనిచేయనీయకుండా టీడీపీ వాళ్లు కుట్రలు చేసి అడ్డుకోవడం చాలా దుర్మార్గం. ముసలోళ్లు, అవిటోళ్లను ఇబ్బంది పెడితే ఎవరూ బాగుపడరు.

– మాలాకొండయ్య, మల్లినేనివారిపల్లి, పీసీపల్లి పంచాయతీ

పారదర్శక పాలనకు అండగా నిలవండి

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్
- నాగిరెడ్డిపాలెంలో ఆత్మీయ సమావేశం
- వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు



నాగిరెడ్డిపాలెంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

పొన్నలూరు: రాష్ట్రంలో నవరత్న పథకాలతో నవశకం పూరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలనకు మరోసారి అండగా నిలవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపాలెంలో బుధవారం వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలన వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పడ్డాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేదవానికి మరింత మేలు జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. జగనన్న పాలనలో పేద, మధ్య తరగతి వారు సుఖంగా జీవిస్తుంటే చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడని, ఆఖరికి వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్ల పంపిణీలో కూడా పచ్చ బ్యాచ్‌తో కుట్రలు చేయించి ఇంటి దగ్గర పింఛన్లు అందకుండా చేశారన్నారు. చంద్రబాబు ద్వంద్వ వైఖరి, కుట్రలు, కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని, తగు సమయంలో తప్పక ఓట్ల రూపంలో బుద్ధి చెబుతారన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయని చంద్రబాబు, మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి రాష్ట్రంలో తిరుగుతూ మోసపూరిత హామీలు ఇస్తున్నారని మంత్రి సురేష్ అన్నారు. ప్రజలు ఆలోచించి ఎవరి హయాంలో ఏమి చేశారో బేరీజు వేసుకొని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగనన్నకు తోడుగా నిలిచి మరోసారి గెలిపించాలన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని మంత్రి సురేష్ కోరారు. ప్రతి కార్యకర్త గడప గడపకు తిరిగి జగనన్న చేసిన మేలును ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మూలే కృష్ణారెడ్డి, కంటు వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి మాల్యాద్రిరెడ్డి, సిరిగిరి మాల్యాద్రి రెడ్డి, పాలూరి శ్రీనివాసులరెడ్డి, గంటెనపల్లి చంద్రశేఖర్, నూతలపాటి శివనారాయణ, గుమ్మళ్ల బ్రహ్మయ్య, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్కువ మందికి ఆరోగ్య శ్రీ సేవలు అందేలా చర్యలు

● డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.రఘునందన్



ఐసీయూని పరిశీలిస్తున్న డీఎంఈ డా రఘునందన్

ఒంగోలు టౌన్: ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎక్కువ మంది ప్రజలకు సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకడమిక్) డా.రఘునందన్ ఆదేశించారు. బుధవారం ఆయన ఒంగోలు ప్రభుత్వ మెడికల్ కళాశాల, జీజీహెచ్‌ను సందర్శించారు. జీజీహెచ్‌లో ఆయనకు సూపరింటెండెంట్ డా.భగవాన్ నాయక్, ఆర్ఎంఓ డా. హనుమంతరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అభా స్కాన్ అండ్ షేర్ గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో అన్నీ రకాల రిపోర్టులను ఈ ఫైల్ చేయాలని సూచించారు. సెంట్రల్ ల్యాబ్, ఐసీయూ, మెడికల్ రికార్డ్స్ విభాగాలను పరిశీలించారు. అనంతరం వైద్య కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన అధిపతులతో సమావేశం అయ్యారు. ఆయా విభాగాల వారీగా కావాల్సిన పరికరాల వివరాలు తెలియజేయాల్సిందిగా కోరారు. కళాశాల స్వరూపాన్ని, ఇంకా సమకూర్చాల్సిన సౌకర్యాలను ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలు వివరించారు. మంచినీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నర్సింగ్ కళాశాల సమస్యని వివరించారు. ఎన్ఎంసీ జాబితా ప్రకారం అన్నీ సమకూరుస్తామని డీఎంఈ చెప్పారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్‌రావు, డా.ప్రభాకర్‌రావు, డా.సుధాకర్ బాబు, డా.బాలాజీ నాయక్, డా.చైతన్య వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా బాలినేని



మాట్లాడుతున్న కుప్పం ప్రసాద్, పక్కన ఆర్యవైశ్య నాయకులు

- ఆత్మసాక్షిని చంపుకుని బాలినేని విమర్శలు చేయడం సరికాదు
- ఆర్యవైశ్యుల చేతిలో టీడీపీ కూటమికి గుణపాఠం తప్పదు
- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్

ఒంగోలు: పార్టీ కార్యకర్తలకైనా, సామాన్యులకైనా కష్టమొస్తే వెంటనే స్పందించే మనసు మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిది అని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దామచర్ల ముందు గొప్పల కోసం కొంత మంది నాయకులు బాలినేనిపై విమర్శలు చేసి శునకానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ జమానాలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పదవికి ఎన్నికలకు పది రోజుల ముందు ఆరు ఉత్తర్వులు జారీచేసిన ఘనుడు చంద్రబాబు అని మండిపడ్డారు. ఆనాడు బాబు రూ.30 కోట్లు విదిల్చితే 30 వేల మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని నిరాశకు గురైన విషయం ఎవరూ మరిచిపోలేదన్నారు. ఆర్యవైశ్యులతో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేసింది సీఎం వైఎస్ మాత్రమే అని పేర్కొన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి వైశ్య భవన్‌లో సమావేశం పెడితే నానా యాగీ చేస్తున్న వారు గతంలో మాగుంట మూడు సార్లు, ఈదర హరిబాబు అనేక మార్లు మీటింగ్‌లు పెట్టినపుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయం కోసం దామచర్లకు బాకా ఊదుతూ.. బాలినేనిపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఆర్యవైశ్య ఆరామ క్షేత్రం, గోశాల నిర్మాణం, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహం బాలినేని ఏర్పాటు చేయించిన వేన్నారు. తామూ మీసాలు తిప్పి తీయగలమని, కాకుంటే ఆర్యవైశ్యుల సంస్కృతి అడ్డు వస్తోందన్నారు. శిద్దా సుధీర్‌కు టీటీడీ బోర్డు మెంబర్‌గా ఇవ్వడంతోపాటు ఆర్యవైశ్యులకు రోజుకు 10 బ్రేక్ దర్శనాలు ఇప్పిస్తానని బాలినేని ప్రకటించారని, దామచర్ల జనార్దన్ ఇప్పించగలడా అంటూ సవాల్ విసిరారు. వేమూరి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీబాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ పై అంతస్తుకు అనుమతి ఇప్పించిన వ్యక్తి మన వాసన్న అనే విషయం మరువరాదన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతి కాంగ్రెస్ నుంచి ప్రారంభమైంది తప్ప టీడీపీ నుంచి కాదని గుర్తుంచుకోవాలన్నారు. బాపూజీ కాంప్లెక్స్‌లో ప్రమాద బాధిత కుటుంబానికి బాలినేని సొంత నిధులు రూ.10 లక్షలు ఇచ్చారని గుర్తు చేశారు. రాజకీయ, కార్పొరేషన్, టీటీడీ బోర్డు మెంబర్ పదవులు, దేవస్థాన చైర్మన్లుగా ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించింది బాలినేని మాత్రమేనని స్పష్టం చేశారు. బాలినేని దమ్మున్న నాయకుడు కాబట్టే రూ.230 కోట్లు తెప్పించి ఇళ్లపట్టాలు ఇప్పించారని, అందులో ఆర్యవైశ్యులు 3 వేల మంది వరకు లబ్ధి పొందారని పేర్కొన్నారు. కరోనా సమయంలో బెడ్లు దొరక్క ఇబ్బంది పడుతుంటే సొంత నిధులతో జర్మన్ షెడ్లు నిర్మించి, ఆక్సిజన్ సౌకర్యం కల్పించి ఆదుకున్న ఏకైక నేత బాలినేని మాత్రమేనన్నారు. డేటా చోరీ చేసిన ఐటీడీపీ నాయకుల ఆగడాలపై ఇప్పటికే తాలూకాలో ఫిర్యాదు చేశామని చెప్పారు. ఎన్ని గిమ్మిక్కులు చేసినా రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యుల చేతిలో టీడీపీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఆర్యవైశ్య నాయకులు వేమూరి ఏడుకొండలు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ చైర్మన్ కోడూరి సత్యం, తడవర్తి వాసు, వేమూరి శ్రీనివాసులు, మునగా సత్యన్నారాయణ, పబ్బిశెట్టి అంజనేయులు, అపోలో ఆనంద్, నాగాంజనేయులు, మట్టారాజా, కోటా రాంబాబు, జయకృష్ణ, సామి వెంకట సుబ్బారావు, హరీష్, సాయికిరణ్, ఐఎస్ శ్రీనివాసులు, వి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

- కలెక్టర్ దినేష్ కుమార్
- పాలుట్ల చెంచుగూడెంలో స్వీప్ కార్యక్రమం



పాలుట్ల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

యర్రగొండపాలెం: ఓటు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న పాలుట్ల చెంచు గూడెంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రంలో కల్పించిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేస్తామని గిరిజనులతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు అవశ్యకతను తెలిపే పోస్టర్లను గృహాలకు అతికించారు.

ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వైపాలెం మండలంలోని పాలుట్ల గిరిజన గూడెంలో నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రతిభను పరీక్షించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. నిబంధనల ప్రకారం ఇక్కడే ఉండాల్సిన ఉపాధ్యాయులు ఉండకపోవడంతోపాటు అర్హతలేని వారితో పాఠాలు చెప్పిస్తున్నారని ఆ గూడేనికి చెందిన పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ.. పరిస్థితిని సమీక్షించకుండా ఏం చేస్తున్నావని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావుపై మండిపడ్డారు. ఆశ్రమ పాఠశాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రీవెరిఫికేషన్ పేరుతో తమకు చెందిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను అటవీ శాఖాధికారులు తీసుకొని 4 నెలలు కావస్తోందని, ఇప్పటి వరకు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నామని గిరిజనులు ఫిర్యాదు చేశారు. ఈ నెల 6వ తేదీలోగా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందజేయాలని ఆయన అటవీ శాఖాధికారులకు ఆదేశించారు. బాల్య వివాహాలకు స్వస్తి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.రవీంద్రరెడ్డి, మార్కాపురం డీడీపీటీ జి.విఘ్నేష్ అపావ్, సబ్ డీఎఫ్ఓ ఎ.వేణు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి జగన్నాధరావు, జిల్లా స్వీప్ నోడల్ అధికారులు జ్యోతి, బి.రవి, ఆర్వో పి.శ్రీలేఖ, డీఎల్‌డీవో సాయికుమార్, తహసిల్దార్ సోమా నాయక్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

631 పొగాకు బేళ్లు విక్రయం

సంతనూతలపాడు: సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్ట పరిధి ఒంగోలు ఒకటో వేలం కేంద్రంలో బుధవారం జరిగిన వేలంలో 631 బేళ్లను విక్రయించారు. క్లస్టర్ పరిధిలోని పేర్నమిట్ట నుంచి 696 బేళ్లకు అనుమతి ఇచ్చారు. 65 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. ఈ వేలంలో కిలో పొగాకు అత్యధిక ధర రూ.231, అత్యల్ప ధర రూ.220, సరాసరి కిలో ధర రూ.229.58 లభించింది. వేలంలో 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. నిర్వహణాధికారి రవికాంత్ పర్యవేక్షించారు.

విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

సంతనూతలపాడు (చీమకుర్తి): ఎండ్లూరు గ్రామం ఎంపీయూపీఎస్‌లో పాఠశాల పూర్వ విద్యార్థి అట్లూరి రామారావు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ తాను 60 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులు చదువుతున్న 45 మంది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం యం.శేషిరెడ్డి అధ్యక్షత వహించగా, సీనియర్ ఉపాధ్యాయిని ఎం భాగ్యమ్మ మాట్లాడారు.

వ్యక్తి ఆత్మహత్య

ఒంగోలు సబర్బన్: నగరంలోని జయప్రకాష్ కాలనీలో వ్యక్తి విషం తీసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తాలుకా ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. జయప్రకాష్ కాలనీలోని ఓ ఇంట్లో మల్లేశ్వర రావు అనే వ్యక్తి పాయిజన్ తాగి మృతి చెందాడు. అయితే మృతుడు ఎక్కడి వ్యక్తో అర్థం కావటం లేదు. స్థానికులు రాజమండ్రి లేక పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తిగా చెబుతున్నారు. మృతుని బంధువుల కోసం ఆరా తీస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు జీజీహెచ్ మార్చురీలో భద్రపరిచామన్నారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

కొత్తపట్నం: విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన కె.పల్లెపాలెంలో బుధవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే.. తమిళనాడు రాష్ట్రం కొత్తగూడెం మండలం భద్రాద్రి గ్రామానికి చెందిన సంజీవశర్మ(35) మిరారి స్వచ్ఛంద సేవా సంస్థలో పనిచేస్తుంటారు. మూడేళ్ల నుంచి కె.పల్లెపాలెంలో తీరం వెంబడి బయటకు వచ్చిన జీవరాశులను తిరిగి సముద్రంలో వదిలిపెడుతుంటాడు. అయితే మంగళవారం రాత్రి ఇంట్లో మోటార్ వేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులను వెంటనే ఒంగోలు రిమ్స్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఎస్సై బి.సాంబశివరావు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

వైఎస్సార్ సీపీలోకి పటాపంజుల శ్రీనివాసరావు



కండువా కప్పి శ్రీనివాసరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని

ఒంగోలు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శిగా ఉంటూ ఇటీవల టీడీపీలో చేరిన పటాపంజుల శ్రీనివాసరావు తిరిగి వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన కొద్ది రోజులకే ఇమడలేక తిరిగి వైఎస్సార్ సీపీ గూటికి చేరారు. ఆయనకు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కఠారి శంకర్, 21వ డివిజన్ కార్పొరేటర్ యనమల నాగరాజు తదితరులు ఉన్నారు.

ఏబీఎంకు పూర్వ వైభవం తీసుకువద్దాం

ఒంగోలు సెంట్రల్: ఘన చరిత్ర కలిగిన ఏబీఎం విద్యా సంస్థలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఏబీఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ పుష్పరాజు అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం వాకర్స్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పుష్పరాజు మాట్లాడుతూ ఒంగోలు నడిబొడ్డులో సువిశాలమైన ప్రాంగణం కలిగిన సంస్థ అని అన్నారు. ఎన్నో వేల మంది ఉన్నత స్థితికి చేరటానికి ఉపయోగపడిన సంస్థ అని అన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బాయిస్ హాస్టల్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ దేవరకొండ వాణి మాట్లాడుతూ సువిశాలమైన తరగతి గదులతో అనుభవజ్ఞులైన లెక్చరర్స్‌తో ఒత్తిడి లేని విద్యాబోధన కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో అందుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జయా శీలారావు విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి పి.మధుసూదనరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పండుటాకుల పడిగాపులు

ఒంగోలు సెంట్రల్: × అవసాన దశలో ఉన్నాం. వయోభారంతో నడవలేని పరిస్థితి మాది. కంటి చూపు మందగించి ఎటూ పోలేక ఇంటిపట్టునే ఉంటున్నాం. పింఛన్ డబ్బులే మాకు జీవనాధారం. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయాన్నే వలంటీర్లు మా తలుపు తట్టి పింఛన్ డబ్బులు ఇచ్చేవారు. జగన్ మా బిడ్డల కన్నా ఎంతో ఆప్యాయంగా చూస్తుంటే దాన్ని ఓర్వలేక చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల కోసం మాపై నిమ్మగడ్డతో కలిసి పగబట్టారు. పింఛన్ కోసం మమ్మల్ని మళ్లీ క్యూలో నిలబెట్టి రాక్షసానందం పొందుతున్నాయని ఫించన్‌దారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



రంగాయపాలెం సచివాలయంలో పడిగాపులు కాస్తున్న పింఛన్‌దారులు

మా ఉసురు తగులుతుంది:



వలంటీర్లు ప్రతి నెల మా ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవాళ్లు. కానీ చంద్రబాబు కారణంగా మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. జగనన్న ఒక్క నెల పాలన లేకుంటే ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నాం. ఉదయం నుంచి పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్నాను. మళ్లీ జగనన్న సీఎం అయితే మాకు ఈ కష్టాలు ఉండదు. ఆయన పాలనలోనే అందరికీ సేవలు సౌకర్యంగా ఉంటాయి.

– నందవరం నారాయణమ్మ, నెహ్రూ నగర్, ఒంగోలు

చంద్రబాబుకు పుట్టగతులు ఉండవు



మా లాంటి ముసలోళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తెల్లవారుజామునే వలంటీర్లు పింఛన్ ఇచ్చారు. దుర్మార్గుడు అయిన చంద్రబాబు అండ్ కో ఆలోచనలతో ఎండలు మాలాంటి వృద్ధులకు ఇబ్బందులు తప్పటం లేదు. మా ప్రాణాలు ఇప్పటి వరకు నిలిచి ఉన్నాయంటే పెద్ద కొడుకులా నెలనెలకు అందించిన పింఛన్‌తో మందులు తెచ్చుకుంటూ ప్రశాంతంగా జీవిస్తున్నాం.

– పుట్టా కోటేశ్వరరావు, నెహ్రూనగర్, ఒంగోలు

ఇంటి దగ్గర పింఛన్ ఇస్తే సహించలేరా



నేను దివ్యాంగురాలిని. నాకు కళ్లు కనిపించవు. గత ఐదేళ్లుగా వలంటీర్లు ఇంటి దగ్గరకు వచ్చి పింఛన్లు ఇచ్చి పోయేవారు. ఇప్పుడు ఇలా సచివాయాలనికి వెళ్లి పింఛన్ తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. దీని కోసం నేను ఒక్కదాన్నే సచివాలయానికి వెళ్లలేను. తోడు ఒకరిని తెచ్చుకోవాలి. మాలాంటి వారికి ఎందుకు ఇంత ఇబ్బందులు పెట్టడం. ఈ పింఛన్ ఇవ్వడం కూడా సహించలేరా.

– మాధవి, గోపాల్ నగర్, ఒంగోలు

చంద్రబాబు ఇంతకింత అనుభవిస్తాడు



నా పేరు షేక్ హబీబున్నీసా. నా వయసు 76. ఈ వయసులో హాయిగా ఇంటి వద్దనే పింఛన్లు తీసుకుంటుంటే ఇప్పుడే తిప్పలు పెట్టాడు చంద్రబాబు. ఆయన హయాంలో కూడా ఇంతే. పింఛన్లు తీసుకోవాలంటే ఒకరోజు పనులు మానుకొని పడిగాపులు కాయాల్సి వచ్చేది. మళ్లీ అలాంటి రోజులు తీసుకొని రావాలని చూస్తున్నాడు. మమ్మల్ని ఇబ్బంది పెట్టిన చంద్రబాబు బుద్ధి మరోసారి బయట పడింది. ఆయన ఇంతకింత అనుభవిస్తాడు.

– షేక్ హబీబున్నీసా, ఇస్లాంపేట, ఒంగోలు

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- పెళ్లూరులో ఇంటింటి ప్రచారం

ఒంగోలు సబర్బన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందని కుటుంబం లేదని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నగరంలోని 17వ డివిజన్ పెళ్లూరులో బుధవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ దేశంలోనే ఏ ఒక్క ముఖ్యమంత్రి చేపట్టని విధంగా రాష్ట్రంలో చెప్పలేనన్ని సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. పెళ్లూరు పడమటిబజార్‌లో నివాసముంటున్న సిద్ధాంతి బాలినేనికి..విజయీభవ అని ఆశీర్వదించారు. ఇంటింటి ప్రచారంలో డివిజన్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ నాగం వెంకట శేషయ్య కూడా బాలినేని వెంటే ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు కఠారి శంకర్, గంటా రామానాయుడు, బొట్ల సుబ్బారావు, గొర్రెపాటి శ్రీనివాసులు, రమాదేవి, కార్పొరేటర్ జడా వెంకటేష్, పెళ్లూరు గ్రామ నాయకులు నక్కా కృష్ణ, నాగం వెంకట్రావు, బొడ్డు జగన్, చేవూరి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెళ్లూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

మళ్లీ పడిగాపుల పాతరోజులు



పెన్షన్ ఎప్పుడు ఇస్తారు అంటూ పడిగాపులు కాస్తున్న పెన్షనర్లు



ఉప్పుగుండూరులో రోడ్డు పక్కన బల్లపై పింఛను కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

నాగులుప్పలపాడు: 'వేకువజామునే ఇంటికి వచ్చి తలుపుతట్టి పింఛను అందించేవారయ్యా బిడ్డలు. ఎవరు చేసిన పాపమో మా పాలిట శాపంగా మారింది. ఉదయం నుంచి పింఛను కోసం ఇలా రోడ్డు పక్కన పడిగాపులు కాయాల్సిన దుస్థితి తెచ్చిన నాయకులందరినీ పేరు పేరునా గుర్తించుకుంటాం'' అంటున్నారు వృద్ధులు. టీడీపీ నేతలు వారి అనుచరుల ద్వారా కోర్టులు, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుల చేసిన పాపం పింఛన్‌దారులకు భారంగా మారింది. వలంటీర్ల నుంచి సచివాలయ సిబ్బందికి లాగిన్ మార్పు కాక, వచ్చినా లైన్లలో పింఛనుదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు.

పింఛనర్లకు కష్టాలు తెచ్చిపెట్టిన టీడీపీ

మద్దిపాడు/సంతనూతలపాడు (చీమకుర్తి): పింఛన్ తీసుకునే వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు తెలుగుదేశం పార్టీ కష్టాలు తెచ్చిపెట్టింది. వలంటీర్లు పింఛన్లు పంచకూడదంటూ టీడీపీతో అంటకాగిన మాజీ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ తన జేబు సంస్థ ద్వారా ఎలక్షన్ కమిషన్‌కు పిటీషన్ దాఖలు చేయడం, దీంతో కమిషన్ ఎన్నికలు ముగిసే వరకూ వలంటీర్లు ఎవరూ పింఛన్లు పంచడం, ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులతో పెన్షన్లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్దేశించగా వారు ఇళ్లకు వెళ్లి ఇస్తే మరో రకమైన ప్రచారం చేయడానికి టీడీపీ పూనుకుంది. అయితే ప్రభుత్వం నడవగలిగిన వారి వరకూ సచివాలయం, అంగన్‌వాడీ సెంటర్లు ప్రభుత్వానికి చెందిన భవనాల్లో ఉండి పెన్షన్లు పంపిణీ చేయాలని, పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి మాత్రం ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మధ్యాహ్నం నుంచి పెన్షన్లు పంపిణీ మొదలు పెట్టారు. ఇంటికి తీసుకొచ్చి ఇచ్చే పెన్షన్లను సచివాలయానికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి కల్పించారని టీడీపీ నాయకులు వృద్ధుల ఉసురు పోసుకుంటున్నారని పలువురు అవ్వతాతలు విమర్శిస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే వలంటీర్లను ఇంటికే పంపించి పింఛన్లు అందజేస్తామని సంతనూతలపాడు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అన్నారు.



సచివాలయ ఉద్యోగి ద్వారా లైన్లో పించను అందుకుంటున్న లబ్ధిదారులు



అమ్మనబ్రోలు సచివాలయం వద్ద పింఛన్ కోసం పడిగాపులు

టీడీపీ నాయకుల నిర్వాకంతోనే ఇబ్బందులు



గత ఐదు సంవత్సరాలుగా పెన్షన్లు వలంటీర్లు 1వ తేదీ తెల్లవారుజామునే ఇంటి దగ్గరకు తీసుకొచ్చి పంచేవారు. టీడీపీ నాయకుల నిర్వాకంతో ఇప్పుడు పెన్షన్లు తీసుకోవడానికి సచివాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఓట్ల కోసం నీచమైన పనులు చేస్తే ప్రజల్లో ఇంకా చులకనవుతారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ఇటువంటి చర్యలు మానుకుంటే మంచిది.

– రామిరెడ్డి అంజమ్మ, పెన్షనర్, గుండ్లాపల్లి

సంక్షేమం, అభివృద్ధికే పట్టం కట్టండి

- 15, 19 డివిజన్లలో ఇంటింటి ప్రచారంలో బాలినేని శచీదేవి, శ్రీకావ్య

ఒంగోలు సబర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికే తిరిగి పట్టం కట్టాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, ఆయన కోడలు శ్రీకావ్యలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని 19వ డివిజన్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలో, పార్కు పరిసర ప్రాంతాలు, బ్యాంకు కాలనీల్లో శచీదేవి, 15వ డివిజన్‌లోని రామ్ నగర్‌లలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ప్రచార కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. 'మహిళలతో మమేకం– స్త్రీ శక్తితో శచీదేవి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి నియోజకవర్గంలో బాలినేని చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 25 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని, తిరిగి ప్రభుత్వం రాగానే అందరికీ ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు తమ్మినేని మాదవి, 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు(చిన్నారి), 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, డివిజన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు నరాల రమణారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆర్.రాజేష్, రవికుమార్, నరేష్, పవన్, సురేష్, రవి, కోటి, చలపతితో పాటు పలువురు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి



రామ్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

పేదలకు ఆర్థిక భరోసానిచ్చిన జగనన్న సంక్షేమం



చీమకుర్తిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- సంతనూతలపాడులో వరుసగా మూడో సారి వైఎస్సార్ సీపీని గెలిపించండి
- చీమకుర్తి పట్టణంలోని ప్రచారంలో ఓటర్లకు మంత్రి మేరుగు విజ్ఞప్తి

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల కుటుంబాల్లో ఆర్థిక భరోసా కల్పించిందని సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. చీమకుర్తి పట్టణంలోని 14 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్ పాదిలి వెంకాయమ్మ బాలకాశయ్య, ఆధ్వర్యంలో బుధవారం మంత్రి మేరుగు నాగార్జున పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికీ తిరిగి ఓటర్లతో మాట్లాడుతూ సీఎం అందించిన సంక్షేమ పథకాల వలన మహిళలు, చిరు వ్యాపారులతో వారి కాళ్ల మీద వారు స్వతంత్రంగా నిలబడే ఆర్థిక శక్తిని పొందారన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటికి వరుసగా రెండు సార్లు వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించారని, మూడోసారి కూడా వైఎస్సార్ సీపీ తరపున పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటంతో పాటు స్థానిక ప్రజలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఫ్యాన్ గుర్తుతో ఉన్న కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక నాయకులతో కలిసి మంత్రి మేరుగు నాగార్జున నిర్వహిస్తున్న ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంటోంది. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, కౌన్సిలర్లు బీమన వెంకట్రావు, తప్పెట బాబూరావు, పాటిబండ్ల గంగయ్య, గంగిరెడ్డి సుందర రామిరెడ్డి, ఆముదాలపల్లి రామబ్రహ్మం, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, దుడ్డు మార్కు, ఎస్.మోహన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ మహేష్

మద్దిపాడు: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి గ్రామాల్లో పార్టీల నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, మద్యం, డబ్బు ఆశ చూపి ఓట్లు ఆకర్షించినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వీ మహేష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో ప్రజలకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. అదే క్రమంలో గ్రామాల్లో ఉన్న అన్ని పార్టీల నాయకులను కూడా బైండోవర్ చేసుకుంటామని, ఎన్నికలను ప్రభావితం చేసే అరాచకవాదులను కూడా అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.



ఇనమనమెళ్లూరులో ప్రజలకు ఎన్నికల నియమావళిని వివరిస్తూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ

తనిఖీ సిబ్బంది అత్యుత్సాహం

- విదేశాల్లో కుమార్తెకు నగదు పంపించేందుకు తండ్రి తీవ్ర అవస్థలు
- సరైన ఆధారాలు ఉన్నా సీజ్ చేశామని అడ్డగింత

నాగులుప్పలపాడు: ఎన్నికల కోడ్ అమలులో ఉందన్న సాకుతో కొంత మంది పోలీసులు తమ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉప్పుటూరి రాజశేఖర్ అమెరికాలో చదువుతున్న తమ కుమార్తె కాలేజి ఫీజు కట్టడానికి బ్యాంకులో నగదు డ్రా చేసుకొని బుధవారం ఒంగోలులో వెస్ట్రన్ మనీ ట్రాన్స్‌ఫర్ కార్యాలయానికి వెళుతున్న క్రమంలో నాగులుప్పలపాడు చెక్‌పోస్టు వద్ద విధుల్లో ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లు ఆపి రాజశేఖర్ వద్ద ఉన్న రూ.99,500 నగదును పట్టుకున్నారు. దీంతో అతను తమ కుమార్తెకు నగదు అవసరాన్ని తగిన ఆధారాలు చూపినప్పటికీ అప్పటికే తాము యాప్‌లో సీజ్ చేసినట్లు ఉన్నతాధికారులకు చూపించామని తెలిపారు. కుమార్తె కాలేజి ఫీజు కోసం తగిన ఆధారాలతో ఉన్న నగదును కూడా ఇలా తనిఖీ సిబ్బంది సీజ్ చేయడంతో ఆ తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

డ్యూటీలో ఉన్న కానిస్టేబుళ్ల అత్యుత్సాహం పై చర్యలు తీసుకోవాలని తగిన ఆధారాలతో జిల్లా కలెక్టర్‌కు, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయండి

- వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు మహేష్

సంతనూతలపాడు: రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు మహేష్ కోరారు. సంతనూతలపాడులో మండల కన్వీనర్ దుంప చెంచు రెడ్డిని బుధవారం సాయంత్రం స్థానిక వడ్డెర నాయకులు, మండల స్థాయి వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి మాట్లాడారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జునను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షుడు దుంపా యలమందారెడ్డి, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ కోలా మణికంత, జిల్లా వడ్డెర సంఘం వైస్ ప్రెసిడెంట్ బుజ్జి, వడ్డెర సంఘం నాయకులు పల్లపు గిరి, తన్నీరు మోహన్రావు, కుంచాల నాగాంజనేయులు, వల్లెపు శ్రీనివాసరావు, కరుకు సుబ్బారావు, తన్ని రాంబాబు, ఓగూరి వీర రాఘవులు, కుంచా లక్ష్మణ, షేక్ హుస్సేన్, షేక్ వలి, కుంచాల అంజి, మస్తాన్, వీరబాబు, ఒంగోలు శివయ్య, మూర్తులు, బసవయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, వాసు పాల్గొన్నారు.



దుంపాచెంచిరెడ్డితో పల్లపు మహేష్ తదితరులు

కరవది పీహెచ్‌సీ తనిఖీ

ఒంగోలు రూరల్: మండలంలోని కరవది పీహెచ్‌సీని జిల్లా వైద్యశాల టాస్క్‌ఫోర్స్ టీం బుధవారం సందర్శించింది. ప్రతి నెల టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో కరవది పీహెచ్‌సీకి వచ్చినట్లు ఎస్‌ఓపీ ప్రసాద్‌బాబు తెలిపారు. పీహెచ్‌సీలో అన్ని విభాగాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. వీరి వెంట మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్ వాణి, డాక్టర్ సుందరప్రసాద్, మండల ఆరోగ్య విస్తరణాధికారి కృష్ణారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.